మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

పీఆర్ గెస్ట్‌హౌస్‌ను వినియోగంలోకి తేవాలి

- ఎంపీడీవోకు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశం

ధర్మారం,జనవరి16: ధర్మారంలో మెయిన్ రోడ్డులో ఉన్న పంచాయతీరాజ్ అతిథి గృహాన్ని తక్షణమే వినియోగంలోకి తీసుకురావాలని అధికార్లను ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశించారు. కొన్నేండ్ల క్రితం పంచాయతీ రాజ్ నిధులతో ఈ అతిథి గృహ భవనాన్ని నిర్మించగా అది వృథాగా ఉంటుంది. ఈ క్రమంలో విప్ లక్ష్మణ్ కుమార్ అట్టి భవనాన్ని స్థానిక ఎంపీడీవో జయశీల, పీఆర్ ఏఈ రాజశేఖర్‌తో కలిసి పరిశీలించారు. భవనం పైకప్పును తక్షణమే మరమ్మత్తులు చేయించాలని, ఆవరణంతా శుభ్రం చేయించి లెవెలింగ్ కోసం మట్టి పోయించి మరమ్మత్తు చేయించాలని ఎంపీడీవోకు లక్ష్మణ్ కుమార్ ఆదేశించారు. మరమ్మతులకు డీఎంఎఫ్‌టీ నిధులను కేటాయిస్తామని లక్ష్మణ్ హామీ ఇచ్చారు. కాగా అతిథి గృహం వినియోగం గురించి ఉన్నతాధికార్లకు నివేదిస్తామని విప్‌నకు ఎంపీడీవో జయశీల వివరించారు .ప్రస్తుతం తాత్కాలికఈ భవనంలో ఉన్న 108 అంబులెన్స్ వాహనానికి ప్రత్నామ్నాయ సౌకర్యం గురించి ఆరోగ్య శాఖ అధికారులతో మాట్లాడుతానని చెప్పారు. ఆయన వెంట కాంగ్రెస్ నేతలు పాలకుర్తి రాజేశం, కొత్త నర్సిం హం, కోమటిరెడ్డి రవీందర్‌రెడ్డి, బొల్లి స్వామి, వొడ్నాల శంకరయ్య సలాది చంద్రయ్య, కాంపల్లి రాజేశం పాల్గొన్నారు.

పక్కా స్కెచ్.. తాళం వేసిన ఇండ్లే టార్గెట్

వివరాలు వెల్లడిస్తున్న సీఐ ప్రమోద్‌రావు

- 33 ఏండ్లుగా రాష్ట్రంలోని అనేకచోట్ల చోరీలు
- ఖని పోలీసులకు చిక్కిన అంతర్‌జిల్లా గజదొంగ షేక్ సలీం

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 16: అతడు పక్కాగా స్కెచ్ వేస్తాడు..పండుగుల సమయంలో తాళం వేసిన ఇండ్లను టార్గెట్ చేసుకుంటాడు..పొద్దంతా రెక్కీ నిర్వహించి చిమ్మచీకట్లో చోరీలకు పాల్పడుతూ ఉన్నదంతా దోచుకెళ్తాడు. ఇలా 33 ఏండ్లుగా రాష్ట్రంలోని పలుచోట్ల చోరీలకు పాల్పడ్డాడు. అనేక జైళ్లల్లో శిక్ష అనుభవించిన అంతర్‌జిల్లా గజదొంగ షేక్‌సలీం, అలియాస్ ఉస్మాన్ అలియాస్ అస్లాం, జగన్ సోమవారం గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులకు చిక్కాడు. సీఐ ప్రమాద్‌రావు వివరాలు వెల్లడిం చారు. జిగిత్యాల జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, అమ్మక్కపేటకు చెందిన సలీం రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో దొంగతనాలు చేసి రాష్ట్రంలోని దాదాపు అన్ని జైళ్లకు వెళ్లాడు. ఇటీవల గోదావరిఖనిలోని మార్కండయకాలనీ, ఎల్‌బీనగర్, రమేశ్‌నగర్ ప్రాంతాల్లో వరుసగా చోరీలు చేశాడు. సాంకేతిక, దొంగతనాల తీరు. ఇతర ఆధారాలతో అంతర్ జిల్లాల గజదొంగ షేక్‌సలీంగా గుర్తించారు. వన్‌టౌన్ ఇద్దరు సీఐలు ప్రమోద్‌రావు, ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో ప్రత్యేక క్రైమ్ టీమ్‌ను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో స్థానిక లక్ష్మీనగర్‌లో సలీంను పట్టుకొని అతని నుంచి 25 తులాల వెండి అభరణాలు స్వాధీనం చేసుకు న్నారు. రాష్ట్రంలోని వివిధ ఠాణాల్లో ఇతడిపై కేసులు ట ఉన్నాయన్నారు. పీడీ యాక్టు కూడా నమోదైందన్నారు. గజదొంగను పట్టుకున్న క్రైమ్ టీమ్ ఎస్ఐ సమ్మయ్య, ఏఎస్ఐ మల్లయ్య, కానిస్టేబుళ్లు తీట్ల శ్రీనివాస్, గోపతి వెంకటేశ్‌ను సీఐ అభినందించారు. శాఖ పరంగా రివార్డుకు రెఫర్ చేస్తామని తెలిపారు.

ఉత్పత్తికి అంతరాయం కలుగకుండా చూడాలి

యైటింక్లయిన్ కాలనీ, జనవరి 16: బొగ్గు ఉత్పత్తికి ఏలాంటి అంతరాయం కలుగకుండా చూడాలని రామగుండం రీజియన్ జీఎం (రక్షణాధికారి) ఎస్ సాంబయ్య అధికారులు, ఉద్యోగులకు సూచించారు. మంగళవారం ఆర్జీ-2 ఏరియాలోని గనిని ఏజెంట్ కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డితో కలిసి సందర్శించారు. గని లోని పని స్థలాలను పరిశీలించి మాట్లాడారు. అనంతరం 3సీమ్‌టాప్‌లో నడుస్తున్న కంటిన్యూస్ మైనర్ పని స్థలాలను తనిఖీ చేశారు. 2024కు సంబంధించి నింతరం రక్షణ సూత్రాలను పాటిస్తూ ఉద్యోగులు పని చేయాలని సూచించారు. నిర్దేశిత లక్ష్యానికి రెండు నెలల గడువు మాత్రమే ఉందని, ప్రమాదాలు జరుగకుండా బొగ్గు ఉత్పత్తిని సాధించేలా కృషి చేయాలని కోరారు. ఏరియా సేఫ్టీ అధికారి బచ్చ రవీందర్, సేఫ్టీ అధికారి రాంకుమార్, అజయ్ కుమార్ ఉన్నారు.

దొరికిన బంగారు ఉంగరం అప్పగింత

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 16: వినోభా నగర్‌కు చెందిన పద్మ లక్ష్మీనగర్‌లో 5 గ్రాముల బంగారు ఉంగరం పోయిందని ఇటీవల గోదావరిఖని వన్‌టౌన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు సీసీ కెమెరాల సహాయంతో ఉంగరం దొరికిన వారిని గుర్తించారు. వారిని ఠాణాకు పిలిపించి ఉంగరాన్ని స్వాధీనం చేసుకొని మంగళవారం బాధిత మహిళకు అప్పగించారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి

పెద్దపల్లి టౌన్ : క్యాలెండర్లు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే విజయరమణరావు, ఉపాధ్యాయులు

- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు
- ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డితో కలిసి పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

పెద్దపల్లి టౌన్/పెద్దపల్లి రూరల్/ సుల్తానాబాద్ రూరల్/కాల్వశ్రీరాంపూర్/ఓదెల జనవరి 16: ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. మంగళవారం పెద్దపల్లిలోని ఆర్ఆర్ గార్డెన్స్‌లో పీఆర్టీయూ కాలెండర్‌ను ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డితో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కాల్వశ్రీరాంపూర్‌లో సోమవారం ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన పెద్దమతల్లి బోనాల వేడుకలకు హాజరయ్యారు. ఆలయంలో పూజలు చేశారు. అనంతరం ముదిరాజ్ కులస్తులు ఎమ్మెల్యేను సత్కరించారు. ఓదెల మండలం గుంపులలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఎమ్మెల్యే ముగ్గులను తిలకించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఆయాచోట్ల ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యమంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. 317జీఓ ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేస్తామని, సీపీఎస్ రద్దుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పెద్దపల్లి మండలం రాఘవాపూర్, గౌరెడ్డిపేటలో పలు సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. సుల్తానాబాద్ మండలం నీరుకుళ్ల మానేటి రంగనాయక స్వామి ఆలయ ఆవరణలో నిర్వహించనున్న సమక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను ఎమ్మెల్యే విజయరమణరావు పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలుగకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమాల్లో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు కర్రు సురేశ్, ప్రధాన కార్యదర్శి గండు కృష్ణమూర్తి, ఉపాధ్యాయ నాయకులు బండ ఓదెలు, నారాయణ, రాధ, లక్ష్మీప్రసన్న, రాజన్న, సతీశ్‌బాబు, శ్రీనివాస్, హరికృష్ణ, రజమౌళి, గోపగాని సారయ్య గౌడ్, అంతటి అన్నయ్యగౌడ్, ఉప్పు రాజు, బోడ్డపల్లి శ్రీనివాస్, కౌన్సిలర్లు భూతగడ్డ సంపత్, తూముల సుభాష్ రావు, నూగిల్ల మల్లయ్య, కాల్వశ్రీరాంపూర్ బోనాల వేడుకల్లో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రానవేన శ్రీనివాస్, సభ్యులు చొప్పరి సదానందం, చిలువేరు శ్రీనివాస్, రానవేన క్రాంతి, చెప్పాల శ్రీనివాస్, రానవేన రమేశ్, అక్కల రవి, బంగారి శ్రీనివాస్, బండారి ఓదెలు, మాజీ ఎంపీటీసీ బంగారి లావణ్యరమేశ్, నాయకులు చేతి ధర్మయ్య, అక్కల బాపన్న, గుంపులలో ఎంపీటీసీ తిప్పారపు శారదాసంపత్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి, రాఘవాపూర్, గౌరెడ్డిపేట సర్పంచ్‌లు ఆడెపు వెంకటేశం, కొమ్ముశ్రీనివాస్ పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇప్పిస్తా

ఎలిగేడు, జనవరి 16: జర్నలిస్ట్‌లందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే విజయ రమణారావు భరోసాఇచ్చారు. ఎమ్మెల్యే నివాసం శివపల్లిలో టీడీ బ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించారు. జర్నలిస్టుల ఇబ్బందుల గురించి ఎమ్మెల్యేకు వివరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టులకు తప్పకుండా ఇండ్ల నివేశన స్థలాలు ఇప్పిస్తానని, త్వరలోనే జర్నలిస్టు సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి ప్రణాళికా బద్ధంగా జర్నలిస్టుల కోసం చర్చలు జరిపి తగిన నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇక్కడ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు పోగుల విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సుంక మహేశ్, నాయకులు మారం తిరుపతిరెడ్డి, బోయిని వినోద్, సుంక శ్రీధర్, సబ్బు సతీష్, కల్లపెల్లి దేవేందర్, ఓంకార్, బొల్లి సత్యం, పిట్టల పరమేశ్, గోపికృష్ణ, చొప్పరి సుమన్, బాలరాజు ఉన్నారు.

బస్సును పునరుద్ధరించాలని..

- మల్లాపూర్‌లో విద్యార్థుల రాస్తారోకో

రోడ్డుపై బైఠాయించిన విద్యార్థులు

ధర్మారం,జనవరి16: కరీంనగర్ నుంచి ల్యాగలమర్రి వరకు గతంలో నడిచిన ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలని మంగళవారం మల్లాపూర్ శివారులో విద్యార్థులు రాస్తారోకో చేశారు. కొన్నేళ్లపాటు కరీంనగర్ -2డిపోకు చెందిన బస్సు పత్తిపాక, నర్సింగాపూర్ గ్రామాల మీదుగా పెగడపల్లి మండలం ల్యాగలమర్రి వరకు ఉదయం 7:30 నుంచి 8 గంటల సమయంలో నడిచేది. ఈ బస్సు కరీంనగర్, చొప్పదండి కి కళాశాలకు వెళ్లటానికి విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడేది. అయితే ఈ బస్సును కొన్ని నెలల క్రితం రద్దు చేశారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం మల్లాపూర్ శివారులోని కరీంనగర్ - రాయపట్నం రహదారిపై ఉన్న ఎస్సారెస్పీ కాల్వ బ్రిడ్జిపై రాస్తారోకో చేశారు. సుమారు గంటపాటు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న ఎస్ఐ-2 అశ్విని సిబ్బందితో అక్కడకు చేరుకున్నారు. సమస్య పరిష్కారానికి ఆర్టీసీ ఉన్నతాధికార్లతో మాట్లాడుతామని ఎస్ఐ నచ్చజెప్పి ఆందోళనను విరమింపచేశారు.

'ఆన్‌లైన్' ఎంట్రీకి నేడు ఆఖరు

కోల్‌సిటీ, జనవరి 16: అభయహస్తం పథకాలకు సంబంధించి లబ్ధిదారుల ఎంపికకు ఇటీవల దరఖాస్తులను స్వీకరించిన విషయం తెలిసిందే. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు నిర్దేశించిన గడువు బుధవారంతో ముగియనుంది. అయితే రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ప్రజాపాలన దరఖాస్తుల కంప్యూటరీకరణ పనులు ఇంకా మిగిలే ఉన్నాయి. మధ్యలో మూడు రోజులు సంక్రాంతి సెలవులు రావడంతో ఆన్‌లైన్ నమోదు ప్రక్రియకు అంతరాయం కలిగింది. రామగుండం నగర పాలక సంస్థలో నిర్వహించిన ప్రజాపాలన వార్డు సభల్లో మొత్తం 49,192 దరఖాస్తులు వచ్చాయి. గడువు అనంతరం కూడా నగర పాలక సంస్థ కార్యాలయంలో దరఖాస్తులను ప్రత్యేక కౌంటర్ల ద్వారా స్వీకరించారు. దాంతో మరో 3వేల దాకా కూడా దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కాగా, నగర పాలక సంస్థ పరిధిలో 57,418 గృహాలకు గాను ఈనెల 5వ తేదీ వరకు 46857 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 2335 దరఖాస్తులు కొత్త రేషన్ కార్డులు, ఇతర వాటి కోసం వచ్చాయి. ఆ మరుసటి రోజు నుంచే దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియను కమిషనర్ సీహెచ్ నాగేశ్వర్ రావు ప్రారంభించారు. కంప్యూటరీకరణ పనులకు కార్యాలయంలో 25 మంది ఆపరేటర్లతోపాటు అదనంగా జేఎన్‌టీయూ విద్యార్థులు, ఆర్పీలు ఇతరులు దాదాపు 200 మంది భాగస్వామ్యంతో దరఖాస్తులను కంప్యూటరీకరణ పనులు చేపట్టారు. ఇప్పటివరకు దాదాపు 70 శాతం పూర్తయినట్లు తెలుస్తున్నది. ప్రభుత్వం నిర్దేశించిన గడువు బుధవారంతో ముగియనుంది.

సంక్రాంతి రోజు..సరదాగా

- కైట్ ఫెస్ట్‌వల్‌లో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్, మాజీ ఎమ్మెల్యే చందర్

నిత్యం రాజకీయాల్లో బిజీగా కనిపించే నాయకులు సంక్రాంతి వేళ సరదాగా గడిపారు. సోమవారం ఉదయం ఖని చౌరస్తాలో రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో కైట్‌ఫెస్ట్ నిర్వహించారు. కార్యకర్తలతో కలిసి పతంగులు ఎగురవేశారు. మధ్యాహ్నం కాంగ్రెస్ నేతలు నిర్వహించిన పతంగుల పండుగలో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కుటుంబసమేతంగా పాల్గొన్నారు. గాలిపటాలు ఎగురవేస్తూ ఆకట్టుకున్నారు.

- కోల్‌సిటీ, జనవరి 16:

దొరికిన హ్యాండ్‌బ్యాగ్ బాధితురాలికి అప్పగింత

పెద్దపల్లి టౌన్, జనవరి 16: ఓ మహిళ పొగొట్టుకున్న హ్యాండ్‌బ్యాగ్‌ను గుర్తించి బాధితురాలికి అప్పగించి నిజాయతీ చాటారు. తుర్కలమద్దికుంట యువకులు. పెద్దపల్లిలో మంగళవారం రాత్రి నిట్టూరుకు చెందిన ముకల రజిత ఇంటికి వెళ్తూ హ్యాండ్ బ్యాగ్‌ను జెండా చౌరస్తా సమీపంలో పొగుట్టుకున్నది. పెద్దపల్లి జెండా మీదుగ తుర్కలమద్దికుంటకు చెందిన కలవేణ మహేందర్, ముక్కేర వేణు జెండా వద్ద హ్యాండ్ బ్యాగ్‌ను చూసి బైక్‌ను ఆపారు. తర్వాత పెద్దపల్లి పోలీసులకు హ్యాండ్ బ్యాగ్‌తోపాటు అందులోని రూ.27 వేలు, రెండు ఖాళీ చెక్కులు, దాదాపు రూ.20వేల విలువైన ఫోన్‌ను పెద్దపల్లి ఎస్ఐ-2 మల్లేశ్‌కు అప్పగించారు. దీంతో బ్యాగ్‌లో లభించిన ఆధారాలతో బాధితురాని పిలిపించి అందులో ఉన్న డబ్బులు, వస్తువులు అప్పగించ్చారు. పోయిన డబ్బులు, వస్తువులు అప్పగించడం పట్ల మేకల రజిత ఎస్ఐ మల్లేశ్‌కు తుర్కలమత్తికుంట గ్రామ యువకులకు కృతజ్ఞలు తెలిపారు. యువకులను ఎస్ఐ అభినందించారు.

ఘనంగా ఐఎండీ దినోత్సవం

అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

జ్యోతినగర్(రామగుండం), జనవరి 16: భారత వాతావరణ శాఖ(ఐఎండీ) 150వ వ్యవస్థాపక దినోత్సవం సోమవారం రామగుండంలోని వాతావరణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్కూల్ పిల్లలతో కలిసి ఉద్యోగులు, సిబ్బందితో కలిసి కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా ఢిల్లీ భారత వాతావరణకేంద్రంలో కొత్తగా విడుదల చేసిన ఐఎండీ యాప్ ఆవిష్కరణ ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకించారు. తీవ్రమైన వాతావరణ హెచ్చరికలతో పాటు గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రత్తలు, గాలిలో తేమశాతం, గాలుల వేగం వంటి వివరాలను 'పంచాయతీ వాతావరణ' సేవా యాప్ ద్వార పొందవచ్చని రామగుండం వాతావరణ శాఖ ముఖ్య అధికారి వీవీ ప్రదీప్‌కుమార్ తెలిపారు. ప్రాంతం పేరు పిన్‌కోడ్ లేదా అక్షాంశ రేఖాంతం తెలిపి సులభంగా వాతావరణ మార్పులను పొందవచ్చన్నారు. ఇక్కడ రామగుండం వాతావరణ శాఖ ఉద్యోగులు రంజిత్, ప్రేమ్, రాజ్‌కుమార్ ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి కమాన్, జనవరి 16 : 5వ తరగతి, టీఎస్‌డబ్ల్యూఆర్‌సీవోఈ సెట్‌లో ఇంటర్ 2024 ప్రవేశానికి జనవరి 20 వరకు దరఖాస్తు గడువు పొడిగించినట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా సమన్వయ అధికారి ఎం మంజుల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదో తరగతిలో ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. 2023-24లో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు ఆన్‌లైన్‌లో రూ. 100 రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఐదో తరగతి ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11న ఉంటుందని, వివరాలకు https://tgcet. cgg.gov.in లో సంప్రదించాలని పేర్కొన్నారు. ఇంటర్ టీఎస్‌డబ్ల్యూఆర్‌సీవోఈ సెట్ -2024 కోసం జనవరి 20లోగా ఆన్‌లైన్‌లో రూ. 200 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. వివరాలకు https://tsswreisjc.c gg.gov.in లో సంప్రదించాలని సూచించారు.

ఘనంగా లక్ష్మీదేవర బోనాలు

ఆలయంలో వేసిన పట్నాలు

నెత్తిన బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

మంథని/మంథని రూరల్, జనవరి 15: మకర సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని బోయినిపేట, మండలంలోని గుంజపడుగులో శ్రీ లక్ష్మీదేవర బోనాల వేడుకలను వైభవంగా నిర్వహించారు. ముదిరాజ్ కులస్తులు, భక్తులు పట్టణంలోని బోయినిపేటలో, గుంజపడుగు గ్రామంలోని శ్రీ లక్ష్మిదేవర ఆలయంలో వేర్వేరుగా బోనాలు సమర్పించుకొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో బోయినిపేట, గుంజపడుగు గ్రామాల్లో సందడి నెలకొంది.

వైభవంగా పెద్దమ్మతల్లి బోనాలు

కాల్వశ్రీరాంపూర్, జనవరి16: మండల కేంద్రంలో ముదిరాజ్ కులస్తులు పెద్దమ్మతల్లి బోనాల పండుగను అత్యంత వైభవంగా జరిపారు. ఉత్సవాలకు ఎమ్మెల్యే విజయరమణారావు ముఖ్య అతిథి గా హాజరై పెద్దమ్మ దేవాయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్‌లు ఎమ్మెల్యేను సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఏటా సంక్రాంతి పండుగ రోజున ముదిరాజ్ కులస్థులు పెద్దమ్మతల్లి బోనాలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. పెద్దమ్మ తల్లి మండల ప్రజలను చల్లగా కాపాడాలని వేడుకున్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రానవేన శ్రీనివాస్, సభ్యులు చొప్పరి సదానందం, చిలువేరు శ్రీనివాస్, రానవేన క్రాంతి, చెప్పాల శ్రీనివాస్, రానవేన రమేశ్, అక్కల రవి, బంగారి శ్రీనివాస్, బండారి ఓదెలు, మాజీ ఎంపీటీసీ బంగారి లావణ్యరమేశ్, నాయకులు చేతి ధర్మయ్య, అక్కల బాపన్న, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ లు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

స్వామివారికి ఆభరణాలతో వస్తున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

అయ్యప్ప ఆలయ అభివృద్ధికి కృషి

- రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్

కోల్‌సిటీ, జనవరి 16: ఖని కోదండ రామాలయంలో గల అయ్యప్ప ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ హామీ ఇచ్చారు. సంక్రాంతి సందర్భంగా సోమవారం ఆలయంలో నిర్వహించిన తిరు ఆభరణం ప్రత్యేక పూజల్లో సతీసమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళం అందజేశారు. మాలధారులు, భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయంలో అన్ని వసతులు కల్పిస్తామని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు.

పరామర్శ

11వ డివిజన్ భగత్ నగర్‌కు చెందిన బొమ్మ ప్రభాకర్ గౌడ్ కొద్ది రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అతని పరిస్థితి తెలుసుకున్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మంగళవారం అతని ఇంటికి వెళ్లి పరామర్శించారు. అతని కుటుంబ పరిస్థితి అడిగి తెలుసుకొని తనవంతుగా సహకారం అందిస్తానని ధైర్యం చెప్పారు. ఆయన వెంట కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్విని ప్రకాశ్ ఉన్నారు

సీఎంఆర్ డెలివరీ చేయాలి

పెద్దపల్లి, జనవరి16: జిల్లాలో 2022-23 వానకాలం సీజన్‌కు సంబంధించి కస్టం మిల్లింగ్ రైస్‌ను ఈనెలాఖరులోగా డెలివరీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్‌లాల్ అధికారులు, మిల్లర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని తన చాంబర్‌లో బకాయిపడ్డ సీఎంఆర్‌పై సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశిత గడువులోగా సీఎంఆర్ విడుదల చేయాలన్నారు. ఇక్కడ జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ ముప్పిడి శ్రీకాంత్, డీటీ శంకర్ ఉన్నారు.

'బస్టాండ్'లో రుషుల పేరిట మొక్కలు

- నాటించిన బీడీ కంపెనీ టేకేదార్ రాజేశం

రాజేశంతో కలిసి మొక్క నాటుతున్న ప్రజా ప్రతినిధులు

ధర్మారం,జనవరి16: ధర్మారం బస్టాండ్ ఆవరణలో స్థానిక బీడీ కంపెనీ టేకేదార్ చింతల రాజేశం రుషుల పేర్లతో మొక్కలు నాటించి పర్యావరణ ప్రేమికుడిగా నిలిచారు. బస్టాండ్ ఆవరణలో సొంత ఖర్చులతో మొక్కలు నాటించటానికి దాత రాజేశం ముందుకు వచ్చారు. ఆర్టీసీ అధికారులు అనుమతించటంతో రాజేశం 6 బాదం, 6 వేప మొక్కలు తెప్పించి వాటికి రక్షణగా ఇనుప జాలీలు తయారు చేయించి మొక్క ఒక రుషిపేర సప్త రుషుల పేర్లు రాయించాడు. సర్పంచ్ పూస్కూరు జితేందర్‌రావు, వైస్ ఎంపీపీ మేడవేని తిరుపతి, ఎంపీటీసీ-1 తుమ్మల రాంబాబు సోమవారం సంక్రాంతి సందర్భంగా ఈ మొక్కలను నాటి అతనిని అభినందించారు. నాటిన మొక్కలకు నీరు పోయించి సంరక్షిస్తానని దాత రాజేశం పేర్కొన్నారు. ఆర్టీసీ కంట్రోలర్ భూక్యా రాజు నాయక్, గోనె దేవయ్య, మాజీ ఎంపీటీసీ కాంపెల్లి చంద్రశేఖర్, అడ్వొకేట్ బొట్ల లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు.

జాతర ఏర్పాట్ల పరిశీలన

గోదావరిఖని, జనవరి 16: గోదావరి పరీవాహక ప్రాంతంలో నిర్వహించే సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను సింగరేణి ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ పరిశీలించారు. భక్తులకు సింగరేణి ఆధ్వర్యంలో సౌకర్యాలు చేపట్టనున్న దృష్ట్యా ఆ పనులను పరిశీలించారు. తాగునీటి వసతి, అమ్మవార్ల దర్శనానికి వెళ్లే భక్తులకు బారీకేడ్లు, విద్యుత్, స్నానఘట్టాలు, ఆలయ ప్రాంగణంలో లైటింగ్ తదితర ఏర్పాట్లను అధికారులతో పర్యవేక్షించారు. అలాగే జీడీకే-11వ గని వద్ద రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ నిర్మాణానికి భూమిపూజ చేపడుతున్నందున ఆ ఏర్పాట్లను కూడా పరిశీలించారు. కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, డీజీఎం నాగేశ్వరరావు, వసంత్ కుమార్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఎంను పరామర్శించిన ఎమ్మెల్సీ

ఓదెల, జనవరి 16: కొలనూర్‌కు చెందిన జంగ వెంకటమ్మ అనారోగ్యంతో మృతి చెందగా, ఆమె కుమారుడు ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడు, తెలంగాణ మ్యాథ్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు మనోహర్‌రెడ్డిని ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి మంగళవారం పరామర్శించారు. వెంకటమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. వెంట ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ నాగేశ్వర్‌రావు, మాజీ ఎంపీటీసీ పర్శ రమేశ్ ఉన్నారు.

అధ్యక్ష పదవికి నామినేషన్

రామగిరి, జనవరి 16: సింగరేణి సంస్థలో అధికారుల సంఘం ఎన్నికల సందడి మొదలైంది. ఈమేరకు ఆర్జీ-3, ఏపీఏ ఏరియా అధికారుల సంఘం (సీఎంవోఏ) అధ్యక్ష పదవికి ఆర్జీ-3 ఎస్‌వోటూ జీఎం జీ రఘుపతి మంగళవారం నామినేషన్ వేశారు. సింగరేణిలో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడగా అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. నామినేషన్‌ను జీఎం సుధాకర్ రావుకు అందజేశారు. కార్యక్రమంలో ఓసీపీ-2 అధికారి రాజేందర్, ఐఈడీ డీజీఎం చంద్రశేఖర్, జైలుబుద్దీన్, కాశీ విశ్వేశ్వరరావు ఉన్నారు.

ప్రభావిత గ్రామాలను అభివృద్ధి చేయాలి

జ్యోతినగర్, జనవరి 16: రామగుండం ఎన్టీపీసీ ప్రభావిత గ్రామాలను సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ కోరారు. ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని వీ